మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

కావలెను

'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

కావలసిన ప్రాంతాలు :

కరీంనగర్ జిల్లా : సైదాపూర్, గంగాధర, గన్నేరువరం, హుజురాబాద్ ఆర్.సి. రామడుగు
జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాలలో స్టాఫ్ రిపోర్టర్లు మరియు మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
సాయిక్రిష్ణ థియేటర్ ఎదురుగా
భగత్‌నగర్, కరీంనగర్.

పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
సెల్ : 83339 98076

మనం
కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్
శనివారం | 23 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 8

## శాంతియుత వాతావరణంలో

# పండుగలను నిర్వహించుకోవాలి

### మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్ బ్యూరో,సెప్టెంబర్22( మనంన్యూస్)జిల్లాలో నిర్వహించుకోనున్న గణేష్ నిమజ్జనం మరియు మిలాదున్ నబి పండుగలను సర్వ మతాల సమ్మిళితంతో శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని రాష్ట్ర బిసి సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో గణేష్ నిమజ్జనం మరియు మిలాదున్ నబి పండుగల ఏర్పాట్లపై ఏర్పాటు చేసిన పీస్ కమిటీ సమావేశంలో మంత్రి గంగుల కమలాకర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈనెల 27న నిర్వహించనున్న గణేష్ నిమజ్జనాన్ని, 29న మిలా దున్ నబి పండుగలను విజయవంతం చేయడంలో సమిష్టిగా కృషి చేయాలని మంత్రి కోరారు. ఇప్పటివరకు జిల్లాలో ఎటువంటి ఘర్షణలు జరగలేదని, అన్ని మతాలను సమానంగా గౌరవించుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లాలో అంగరంగవైభవంగా అధ్యాద్మికతకు అద్దంపట్టేలా నిర్వహిస్తున్న వెంక టేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో ముస్లిం సోదరులు పాల్గొని షర్బత్, స్వీట్లను పంచారని తెలిపారు. సర్వమతాలను గౌరవించుకున్నపుడే సమున్నత అభివృ ద్ధి సాధ్యం అన్నారు. ఎక్కడ ఇప్పటివరకు శాంతి భద్రతలకు విఘాతం కలగ లేదని, హైదరాబాద్ లో మిలాదున్ నబీ పండుగను పోస్టుపోన్ చేసుకున్నార ని, అందుకు వారందరికీ ప్రభుత్వం పక్షాన కృతజ్ఞతాభినందనలను మంత్రి తెలిపారు. తెలంగాణలో శాంతియుత వాతావరణం నెలకొనడంతో అమెరికా వంటి దేశాలలో ఉండే గూగుల్, అమెజాన్ వంటి సంస్థలు హైదరాబాద్ కు వస్తున్నాయని అన్నారు.వినాయక నిమజ్జనం నాడు అధికారులందరు అప్రమత్తంగా ఉండాలని, మెడికల్ క్యాంపుల ఏర్పాటు, సానిటేషన్ పనుల నిర్వహణ తదితర పనులపై అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల నిర్వాహకులు ఇబ్బందులు పడ కుండా విద్యూత్ చార్జీలను చెల్లిస్తానని తెలిపారు.జిల్లా కలెక్టర్ డాః బి. గోపి



మాట్లాడుతూ జిల్లాలో వినాయ నిమజ్జనానికి ఏర్పాట్లను చేయడం జరుగు తుందని, నిమజ్జనానికి వచ్చే విగ్రహాల ప్రకారం పర్యవేక్షించడానికి నోడల్ అధికారులను కూడా నియమించడం జరిగిందని తెలిపారు. 29న నిర్వహించే మిలాదున్ నభి పండుగకు ప్రభుత్వ పరంగా సహకారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపి సుబ్బారాయుడు, జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ, నగర మేయర్ వై. సునీల్ రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీ కిరణ్, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, గ్రందాలయ సంస్థ చైర్మన్ పొన్న అనీల్, యంపిపిలు శ్రీలత, లక్ష్మయ్య లు ఇతరం ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

---

## సింగరేణి గుర్తింపు సంఘ ఎన్నికలపై నీలి నీడలు



7 లో

### పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి

# ప్రత్యేక కార్యాచరణ అమలు

**ఈనెల 25లోపు ఓటరు నమోదు దరఖాస్తుల పరిష్కారం పూర్తి**

**ప్రతి పోలింగ్ కేంద్రంలో అవసరమైన వసతుల కల్పనకు కృషి**

**ప్రభుత్వ కార్యక్రమాల అమలు..**

**ఓటర్ నమోదుపై తహసీల్దార్‌లతో సమావేశం**

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్**

పెద్దపల్లి, సెప్టెంబర్ 22(మనం ప్రతినిధి): పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత మిగతా 2లో..



# పార్టీ అవకాశమిస్తే కరీంనగర్ బరిలో ఉంటా

**- కరీంనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపు ఖాయం**

**- బిఆర్ఎస్ దోపిడీ పాలన పట్ల ప్రజలు విసిగి ఉన్నారు**

**: నగర కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి**



కరీంనగర్, సెప్టెంబర్ 22 (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అవకాశం కల్పిస్తే తాను కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలో ఉండనున్నట్లు నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. తప్పకుండా తనకే టికెట్ కేటాయిస్తారన్న నమ్మకంతో ఉన్నట్లు తెలిపారు. శుక్రవారం నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన జీవితం తెరచిన పుస్తకమని, ప్రజల పక్షాన నికార్సుగా కొట్లాడడం మాత్రమే తెలుసన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన అనుభవం ప్రజా సమస్యల పరిష్కారానికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అవినీతిరహిత పాలన అందించడమే తన ధ్యేయమని కష్ట కాలంలో పార్టీకి పని చేసిన ప్రతి కార్యకర్తను కడుపులో పెట్టుకొని చూసుకుంటానన్నారు. బిఆర్ఎస్ అవినీతి కుటుంబ పాలనను గద్దె దించాలని ప్రజలు నిర్ణయించుకున్నారన్నారు. కరీంనగర్‌లో గంగుల కమలాకర్ అధికార బలంతో కొంత మంది బకాసురులను తయారుచేశారని, ఆయన అండదండలతో గత పది సంవత్సరాలుగా వారు అందినంత దోచుకున్నారని నరేందర్ రెడ్డి ఆరోపించారు. గంగుల అవినీతి పాలనకు వంద రోజులలో చరమ గీతం పాడుతామన్నారు. విజయభేరి సభలో ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాల కార్డును ఇంటిటికి చేరే విధంగా కార్యాచరణ చేపట్టినటు, గత మూడు నెలలుగా గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం ద్వారా దాదాపు ముప్పైవేల ఇండ్లు సందర్శించి స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకున్నామన్నారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సమస్యలకు పరిష్కారం దొరుకుతుందనే విశ్వా సం వ్యక్తం చేశారని కోమటిరెడ్డి అన్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టో ఎమ్మెల్యే శ్రీధర్ బాబు అధ్యక్షతన రూపు దిద్దుకుంటుందని ప్రజల ఆకాంక్షలు నెరవేరే విధంగా ఉంటుందన్నారు. ముఖ్యంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన పిఆర్సి, పదోన్నతులు సరియైన సమయంలో జీతాలు రాకపోవడం అంగన్వాడీ,హెల్త్ వర్కర్లు, ఆశావర్కర్లు అన్ని శాఖలలో కాంట్రాక్ట్, అవుట్ సోర్స్ ఉద్యోగుల రెగ్యులరైజ్ వీటన్నిటికి పరిష్కారం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి రావడం వల్లనే సాధ్యమని నరేందర్ రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు గుండాటి శ్రీనివాస్ రెడ్డి, దన్న సింగ్, పోరండ్ల రమేష్, కుర్ర పోచయ్య, మెతుకు కాంతయ్య,పెద్దిగారి తిరుపతి, జీడి రమేష్, చంద్రయ్య గౌడ్, షేక్ శేహెన్ష, మహమ్మద్ భారీ, ముక్క భాస్కర్, మామిడి సత్యనారాయణ రెడ్డి, మిరాజ్, కీర్తి కుమార్, రాజ్ కుమార్, నదీమ్, ఇమ్రాన్, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి

# ప్రత్యేక కార్యచరణ అమలు

మొదటి పేజీ తరువాయి..

జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్‌లు అరుణశ్రీ, శ్యాంప్రసాద్‌లాల్‌లతో కలిసి ప్రజావాణి దరఖాస్తులు, ధరణి, గృహలక్ష్మి, ఓటరు జాబితా సవరణ దరఖాస్తులు, మీసేవా తదితర అంశాలపై తహాసీల్దార్‌తో సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణలో భాగంగా వచ్చిన అభ్యంతరాలు, నూతన ఓటరు నమోదు కోసం వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సెప్టెంబర్ 25లోగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రంలో అవసరమైన వసతులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలో ర్యాంపులు, టాయిలెట్లు, ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. దివ్యాంగులకు అవసరమైన ఏర్పాట్లు తప్పనిసరిగా ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. సెప్టెంబర్ చివరి నాటికి ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 58 సంబంధించి అర్హులందరికి పట్టాల పంపిణి పూర్తి కావాలని కలెక్టర్ అన్నారు. గృహలక్ష్మి పథకానికి సంబంధించి జిల్లాకు కేటాయించిన ఇండ్లకు లబ్దిదారులకు స్థానిక ప్రజాప్రతినిధుల సమన్వయంతో త్వరితగిన ఎంపికచేసి, రెండు వారాలలో ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ఒక సమస్యపై పలుమార్లు దరఖాస్తులు రాకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ తెలిపారు. మీసేవా ద్వారా ప్రజలకు సకాలంలో ఆదాయ ధృవీకరణ పత్రాలు, కుల ధృవీకరణ పత్రాలు, ఇతర ధృవీకరణ పత్రాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ధరణిలో నమోదయ్యే ఫిర్యాదులు సత్వర పరిష్కారానికి కృషి చేయాలని, పెండింగ్ దరఖాస్తులు పరిష్కారం దిశగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈసమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు మధుమోహన్, హనుమానాయక్, కలెక్టర్ పరిపాలన అధికారి శ్రీనివాస్, కలెక్టరేట్ ఈ విభాగం సూపరింటెండ్ పుష్పలత, తహాసీల్దార్‌లు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికి ఇండ్లు మంజూరు చేయాలి

**సిపిఐ నాయకులు స్వామి, లక్ష్మారెడ్డి**



చిగురుమామిడి, సెప్టెంబర్ 22 (మనం న్యూస్): మండలంలోని గృహలక్ష్మి పథకం కింద దరఖాస్తు చేసుకున్న వారితో పాటు అర్హులైన ప్రతిఒక్కరికి ఇండ్లు మంజూరు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె స్వామి, మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. శుక్రవారం మండల కేంద్రంలోని ముస్కు రాజిరెడ్డి స్మారక భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రెండు దఫాలుగా అధికారంలో వచ్చినప్పటికీ మండలంలో ఒక్కరికి కూడా ఇండ్లు మంజూరు చేయలేదన్నారు. ఒక్క చిన్న ముల్కనూర్ లో కొంత మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించినా ఇంకా అనేక మందికి ఇండ్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఊసే లేకుండా పోయి కొత్తగా ఇండ్ల స్థలం ఉన్న వారికి గృహలక్ష్మి పథకం కింద ఇండ్లు మంజూరు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. దరఖాస్తులు చేసుకోవాలని ప్రజలకు చెప్పడంతో ఇండ్లు లేని పేదలు మండల పరిషత్ కార్యాలయం చుట్టూ తిరిగి దరఖాస్తు చేసుకున్నారని ఇప్పటి వరకు ఇండ్లు మంజూరు చేయలేదన్నారు. ఇండ్లు మంజూరు చేయడంలో పారదర్శకత పాటించాలని ఒక్క అధికార పార్టీ కార్యకర్తలకే ఇండ్లు మంజూరు అవుతాయని గ్రామాల్లో ప్రచారం జరుగుతోందని ప్రజల్లో అపోహలు తొలగిపోవాలంటే అర్హులైన పేదలకు గృహలక్ష్మి పథకం కింద ఇండ్లు మంజూరు కోసం గ్రామాల వారిగా గ్రామ సభలు నిర్వహించి అసలైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అర్హులందరితో కలిసి పోరాటం నిర్వహిస్తామని స్వామి, లక్ష్మారెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు,సింగిల్ విండో డైరెక్టర్ చాడ శ్రీధర్ రెడ్డి నాయకులు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



## వినాయకటవర్స్ విఘ్నేశ్వరుని సన్నిధిలో ఘనంగా కుంకుమ పూజలు

కరీంనగర్ కలెక్టరేట్, సెప్టెంబర్ 22 (మనం న్యూస్): వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా నగరంలోని గణేష్‌నగర్ వినాయకటవర్స్‌లో ప్రతిష్టించిన గణనాథుని సమక్షంలో శుక్రవారం కుంకుమ పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అపార్టుమెంట్‌లోని మహిళలంతా కలిసి విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కుంకుమ పూజల్లో పాల్గొన్నారు. అనంతరం బిజెపి మహిళ మోర్చా రాష్ట్ర నాయకురాలు డాక్టర్ పోతుగంటి సుజాత రెడ్డి మాట్లాడుతూ దేశంలోని హిందువులను ఏకం చేస్తూ, అందరూ కలిసికట్టుగా ఉన్నామన్న సంకేతాన్నివ్వడమే గణపతి నవరాత్రుల ప్రత్యేకతగా పేర్కొన్నారు. తొమ్మిది రోజుల పాటు విఘ్ననాథున్ని వివిధ రీతుల్లో పూజిస్తూ భక్తి పారవశ్యంతో నవరాత్రులను జరుపుకుంటున్నామని చెప్పారు. గణపతి మండపంలో తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు, ఈ పూజా కార్యక్రమాల్లో అపార్టుమెంట్ వాసులే కాకుండా, ఇతర ప్రాంతాల నుంచి ప్రజలు హాజరవుతున్నట్లు తెలిపారు. నగరంలోని ప్రజలు తొమ్మిది రోజుల పాటు భక్తిప్రపత్తులతో గణనాథున్ని పూజించి, ఘనంగా శోభాయాత్ర నిర్వహించి శాంతి సామరస్యంతో నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనాలని సుజాతరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో సుమారెడ్డి, శ్వేతారెడ్డి, రమారెడ్డి, మంజులారెడ్డి, విజయారెడ్డి, పద్మా రెడ్డి, కళ్యాణి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన కవ్వంపల్లి



శంకరపట్నం, సెప్టెంబర్ 22 (మనం న్యూస్): జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం మండలంలో పర్యటించి, ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబ సభ్యులను పరామర్శించార. ఈ సందర్భంగా రాజాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ చింతిరెడ్డి రవీందర్ రెడ్డి, కేశవపట్నం లో కాపర్తి కొమురయ్య, వజీర్ మియా ,కోరెం నారాయణ,కృష్ణమాచారి,సుద్దాల జనమ్మ, వైద్య జయప్రద ,దుర్గం చంద్రయ్య,తాడికల్ లో నరహరి సుశీల అనే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇటీవల వివిధ కారణాలతో మరణించిన మృతుల కుటుంబాలను పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గోపగోని బస్వాగౌడ్, మాజీ జడ్పీటీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ ,పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు రాజిరెడ్డి,మొలంగూరి సదానందం, జనగాం శ్రీనివాస్ గౌడ్, పార్టీ నాయకులు బండారి తిరుపతి, మహేందర్, బి.రాజు,గంగయ్య,సుభాష్,శ్రీశాంత్,ప్రవీణ్, రాజమల్లు, ఇసాముద్దీన్, చంద్రమౌళి,ఎస్ ఎల్ గౌడ్, మామిడి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# తోటికార్మికులకు అండగా ఉంటాం

## మెట్‌పల్లి డివిజన్ పెయింటర్స్ పిఒపి వర్కర్స్ యూనియన్



మెట్ పల్లి సెప్టెంబర్ 22 ( మనం న్యూస్ ) తోటి కార్మికులకు కష్టసుఖాలలో ఎప్పుడూ అండగా ఉంటామని పెయింటర్స్ పిఓపి వర్కర్స్ యూనియన్ మెట్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఏశమేమి గణేష్ అన్నారు. శుక్రవారం సభ్యులు ఇద్దరు మహమ్మద్ జుబేర్, అబ్దుల్ సమీలు పనిచేస్తూ ప్రమాదవశాత్తు గాయపడగా వారికి ఒక్కొక్కరికి 5వేల రూపాయల ఆర్థిక సహాయంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తోటి కార్మికులకు కష్టసుఖాల్లో అండగా ఉంటామన్నారు . భవన నిర్మాణ రంగంలో పని చేసే ప్రతి ఒక్కరూ లేబర్ ఇన్సూరెన్స్ చేయించుకోవాలన్నారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు జనగాం రమేష్ ,ప్రధాన కార్యదర్శి బిజనపల్లి మనోహర్, కోశాధికారి మాతంగి శ్రావణ్, సహాయ కార్యదర్శిలు ఎస్కే గౌస్, షేక్ సోను ,అంకమల్ల మహేష్ మారంపల్లి రాజశేఖర్, నక్క కర్ణాకర్, రాజు, కాతా వినయ్, తాళ్లపల్లి కృష్ణ,ఫరూక్, మెరజ్ ,మరియు ఇతర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఫీజు దీక్ష

సిరిసిల్ల అర్బన్, సెప్టెంబర్ 22 (మనం న్యూస్)ః రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న 5వేల177 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఫీజు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మక్కపల్లి పూజ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించిందన్నారు. గత ఐదు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లకు సంబంధించి 5వేల177 కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్ షిప్ పెంచాలని సంక్షేమ వసతిగృహాల విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలన్నారు. స్కాలర్షిప్ తో సంబంధం లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలని, సెల్ఫ్ ఫైనాన్స్ చదువుతున్న విద్యార్థులకు ఫీజు ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న రాజన్న సిరిసిల్ల జిల్లాలో విద్యార్థులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని జిల్లాలో సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో విద్యార్థులు కాలం గడుపుతున్నారన్నారు. జిల్లాలో బాలుర ఎస్టీ మేనేజ్‌మెంట్ హాస్టల్ ఏర్పాటు చేయాలని, అన్ని మండలాలకు రెగ్యులర్ ఎంఈఓలను నియమించాలని, జిల్లాలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, లెక్చరర్ పోస్టులను



వెంటనే భర్తీ చేయాలనిలేని, మెగా డీఎస్సీ ద్వారా ఖాళీలను భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాలో నెలకొన్న విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మంద అనీల్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర రాకేష్, జిల్లా నాయకులు వేణు, ఆదిత్య, అభిషేక్, సాయిచరణ్, సంతోష్, అరవింద్, భాను, శ్రీకాంత్, నవీన్, లహరిక, శృతి, సంజన తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపుఖాయం

## రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని,నవంబర్ 22 (మనం న్యూస్): రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపుఖాయమని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం 11వ డివిజన్లో ఎమ్మెల్యే చందర్ చేపట్టిన ప్రజా అంకితయాత్రలో బిఆర్ఎస్ నాయకులు బొడ్డు రవీందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంజి బాబు, మేడి సంజీవ్, మేడి సతీష్, చిక్కుడు సదానందం, శ్రీనివాస్, సంపత్ లతో పాటు పలువురికి ఎమ్మెల్యే చందర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్,బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు గులాబీ కండువా కప్పుకోవడానికి ఆసక్తి చూపుతున్నారని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్న సీఎం కేసీఆర్ ప్రభుత్వం మరల వచ్చే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాగా పార్టీ పటిష్టత కోసం, బలోపేతం కోసం తాము ఎల్లవేళలా



కృషి చేస్తామని, రాబోయే ఎన్నికల్లో గులాబీ జెండా ఎగిరే విధంగా పకడ్బందీ కార్యాచరణతో ముందుకు సాగుతామని ఆయన పేర్కొన్నారు.

# చేనేత కార్మికుల కోసం ప్రత్యేక వైద్య శిబిరం

## వైద్యాధికారి డాక్టర్ సనజవేరియా



జమ్మికుంటరూరల్, సెప్టెంబర్ 22( మనం న్యూస్): చేనేత కార్మికుల కోసం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సనజవేరియా అన్నారు. జమ్మికుంట మండలంలోని వావిలాల గ్రామంలో గల వావిలాల ఖాదీ గ్రామోద్యోగు ప్రతిస్థాన్ బండార్‌లో గల చేనేత కార్మికుల కొరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సనజవేరియా ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం ఎన్ సి డి క్యాంప్ నిర్వహించారు, ఖాదీ గ్రామోద్యోగ్ ప్రతిస్థాన్ బండారిలో గల 60 మంది చేనేత కార్మికులకు ఆరోగ్య పరీక్షలు ఎన్ సి డి పరీక్షలు నిర్వహించడంతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత సీజనల్ డిసీజెస్ (వర్షాకాలంలో సంభవించే వ్యాధుల) మీద కండ్ల కలక వ్యాధి మీద డ్రై డే మీద అవగాహన కల్పించారు.చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న చేనేత కార్మికులకు మందులు అందజేశారు. అలాగే ప్రతి నెల 24వ తేదీన జరిగే టిబి నిక్షయ్ దివస్ సందర్భంగా టి బి మీద అవగాహన ర్యాలీ చేపట్టారు.ఇప్పటివరకు జమ్మికుంట మండలంలోని కొత్తపల్లి చేనేత సహకార సంఘం, జమ్మికుంట పట్టణంలోని చేనేత సహకార సంఘంలో వైద్య శిబిరాలు నిర్వహించారు.ఈ వైద్య శిబిరంలో వావిలాల గ్రామ సర్పంచ్ జక్కని శ్రీలత సత్యం, ఎంపీటీసీ మర్రి మల్లేశం, ఖాదీ గ్రామోద్యోగు ప్రతిస్థాన్ బండారి మేనేజర్ నాగమల్ల శ్రీనివాస్, ఎన్ సి డి స్టాఫ్ నర్స్ స్వప్న ఆరోగ్య శాఖ సిబ్బంది సరస్వతి ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్యం వెదజల్లుతున్న వాహనాలను నిషేధించాలి

## సుప్రీంకోర్టు ఆదేశాలను పాటించని యంత్రాంగం



వీణవంక-సెప్టెంబర్ 22 (మనం న్యూస్) : కాలుష్యం వెదజల్లుతున్న వాహనాలను నిషేధించాలని, పదిహేను సంవత్సరాలు దాటిన డీజల్ వాహనాలను, 20సంవత్సరాలు దాటిన ద్విచక్రవాహనాలను సుప్రీంకోర్టు నిషేధించాలని ఆదేశాలు జారీ చేసిన అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో అమలుచేయడం లేదని సామాజిక కార్యకర్త మహమ్మద్ ఖాజా అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాలుష్యం గణనీయంగా పెరిగిందని ,హైదరాబాద్ ,వరంగల్, రామగుండం, సంగారెడ్డి లాంటి నగరాల్లో కాలుష్య పరిమాణ సూచిక 20 పిపిఎంకు చేరడం అత్యంత ఆందోళనకరమని అన్నారు. కాలుష్యాన్ని అరికట్టే దిశగా కాలం చెల్లిన వాహనాలనుఆర్టీ ఏ అధికారులు పోలీసుల సహకారంతో పూర్తి స్థాయిలో నిషేధించి వాటి స్థానంలో కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ (సిఎన్‌జి) తో నడిచే వాహనాలను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఢిల్లీ,గోవా పాండిచ్చేరి,హర్యానా లాంటి రాష్ట్రాలలో అక్కడి ప్రభుత్వాలు సిఎన్‌జి ద్వారా వాహనాలు అందుబాటులోకి తీసుకొచ్చారని అన్నారు. రాష్ట్రప్రభుత్వం తమవంతు బాధ్యతగా అధికారులపై ఒత్తిడి తెచ్చి కాలం చెల్లిన వాహనాలను తుక్కుగా పరిగణించి చర్యలు చేపట్టాలనికోరారు.



# శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ గని వినాయకునికి

## జిఎం దంపతుల ప్రత్యేక పూజలు

మంచిర్యాల, సెప్టెంబర్ 22 (మనం న్యూస్): వినాయక చవితి పండుగ సందర్భంగా శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ గనిలో ప్రతిష్టించిన విఘ్నేశ్వరునికి శుక్రవారం జిఎం దంపతులు బి.సంజీవరెడ్డి, రాధాకుమారిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారితో పాటు గని మేనేజర్ సుదీర్ జక్కుల్ వార్ దంపతులు, ప్రాజెక్ట్ ఆఫీసర్ పురుసోతం రెడ్డి దంపతులు పాల్గొని పూజలు చేసారు. ఈ ఉత్సవాల్లో గుర్తింపు సంఘం టిబికెఎస్ ఏరియ వైస్ ప్రెసిడెంట్ కె.సురేందర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఇంజనీర్ చంద్రశేఖర్, వెల్ఫేర్ ఆఫీసర్ శంకర్, పిఓఏ కె.వెంకట స్వామి, బానేష్ ,ఫిట్ కార్యదర్శి, ఇతర నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# పర్యావరణ హితం కోసం ఎలక్ట్రిక్ బస్సులు నడుపాలి



వీణవంక-సెప్టెంబర్ 22 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వారు పర్యావరణ పరిరక్షణ కొరకు ఎలక్ట్రిక్ బస్సులు నడుపాలని బ్యాంకింగ్ రంగ నిపుణులు సబ్బని రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలుష్యం విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో పర్యావరణాన్ని రక్షించేందుకు ఆర్టీసి వారు జిల్లా కేంద్రాల నుండి రాష్ట్ర రాజ. దానిహైదరాబాద్‌కు అనుసందిస్తూ ఎలక్ట్రిక్ బస్సులను నడుపాలని,అంతేకాకుండా ఎలక్ట్రిక్ బస్సులో ప్రయాణిస్తే ప్రయాణీకులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని, క్షేమంగా గమ్యస్థానానికి చేరుతారని అన్నారు. ఈ బస్సులు నడుపడం వల్ల కాలుష్యం గణీయంగా తగ్గుతుందని, ప్రస్తుతం ఆర్టీసి వారు ఈ బస్సులను కేవలం హైదరాబాద్‌నగరంలోని శంషాబాద్ ,హైటెక్‌సీటి,సికింద్రాబాద్ తదితర ప్రాంతాల లో మాత్రమే నడుపుతున్నారని, రాష్ట్ర మంతటా ఈ బస్సులను విస్తరింపచేయాలని ఆర్టీసి యండి సజ్జనార్‌ను కోరారు.

# తెలంగాణ ప్రభుత్వం చిత్ర పరిశ్రమను ఆదుకోవాలి

### సినీ హీరో, దర్శకుడు వినయ్ బాబు

చిగురుమామిడి, సెప్టెంబర్ 22 (మనం న్యూస్)ః ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ చిత్ర పరిశ్రమ కళాకారులు అనేక ఇబ్బందులను ఎదుర్కొని, ఆంధ్ర హీరోల ఆధిపత్యం నుండి ముందుకు వెళ్లలేక పోతున్నారని హీరో, డైరెక్టర్ వినయ్ బాబు పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణ ప్రభుత్వం ఇక్కడి చిత్రపరిశ్రమను ఆదుకోవాల్సిన అవసరముందని అభిప్రాయం వ్యక్తం చేశారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన వినయ్‌బాబు శుక్రవారం 'మనం'తో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక తెలంగాణ చిత్ర పరిశ్రమ అన్ని హంగులతో అభివృద్ధి జరుగుతుందని ఆశించామని, కానీ ప్రభుత్వం ఆ వైపు దృష్టి పెట్టకపోవడం బాధాకరమన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ కళాకారులను ఆంధ్రులు గుర్తించలేదని, అన్ని రంగాల్లో నిష్ణాతులైన ఆర్టిస్టులు ఉన్నా, వారికి తగిన ప్రోత్సాహం లేక వారి కలలు మరుగున పడే ప్రమాదముందన్నారు. తెలంగాణ యాస, భాషను ఆంధ్ర సినీ వర్గం గతంలో వక్రీకరించినా, నేడు తెలంగాణ మాండలిక భాషలో పలు చిత్రాలు విజయవంతంగా నడుస్తున్నాయన్నారు. అనేకమంది టెక్నీషియన్లు, సీనియర్, జూనియర్ ఆర్టిస్టులు, మేకప్‌మెన్‌లు, డాన్సర్లు వివిధ విభాగాల్లో పని చేసే వర్కర్లు ఉపాధిని పొందే





అవకాశం ఉంటుందని తెలిపారు. ఇప్పుడిప్పుడే తెలంగాణ చిత్ర పరిశ్రమ అన్ని భాషలకు దీటుగా చిత్రాలను మంచి కథతో నిర్మించి ప్రజాదరణ పొందుతున్నాయని అలాగే అవార్డులు రివార్డులు సొంతం చేసుకుంటున్నాయని వినయ్ బాబు తెలిపారు. ఈ మధ్యకాలంలో తన స్వీయ దర్శకత్వంలో తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కించిన సీతారామపురంలో ఒక ప్రేమ జంట చిత్రం అత్యధిక థియేటర్లలో ప్రపంచవ్యాప్తంగా విడుదలై మంచి విజయం అందుకుందన్నారు. చాలా అద్భుతంగా మలిచిన మూవీ ఇప్పుడు ప్రముఖ ఓటిటి, ఆహా లో స్ట్రీమింగ్ అవుతుందన్నారు. స్వచ్ఛమైన ప్రేమ కథతో ఇంటిల్లుపాది అందరూ కలిసి చూసే ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్ చిత్రంగా మలిచిన ఈ చిత్రాన్ని అందరూ తప్పకుండా చూడాలని కోరారు. గత సినీ చరిత్రను తిరగవేసినట్టయితే ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు మన తెలంగాణ భాషకి చులకన భావం, చిన్నచూపు మెండుగా ఉన్నాయని, కొన్ని కొన్ని సినిమాలు విలన్ లేదా కామెడీయన్స్ కి డైలాగులు ఇచ్చి కొట్టి పడేసేవారన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక మన యాస భాషకి ప్రత్యేకమైన గుర్తింపు వచ్చిందన్నారు. ఇప్పుడు తెలంగాణ సినిమాల ట్రెండ్ నడుస్తుందని, పెద్ద పెద్ద హీరోలు సైతం తెలంగాణ యాసలోనే సినిమాలు తీస్తున్నారని ఇదొక మంచి శుభ తరుణమని వెల్లడించారు. ఒకప్పుడు ఆంధ్ర పేరుతో అనేక సినిమాలు వచ్చాయని నేడు తెలంగాణ పేర్లతో సినిమాలు వస్తున్నాయని ఆ




కోవలో చిగురుమామిడి మండలంలో ఉన్న సీతారాంపురం పేరుతో సినిమా తీసినట్లు, అలాగే ఓదెల గ్రామం పేరుతో ఓదెల రైల్వే స్టేషన్, భీమదేవరపల్లి పేరుతో భీమదేవరపల్లి బ్రాంచ్, రుద్రంగి గ్రామం పేరుతో రుద్రంగి అను సినిమాలు వచ్చాయని గుర్తు చేశారు. గత 20 ఏళ్లుగా సినిమా ఫీల్డ్‌ను నమ్ముకొని ఉన్న తనకు ప్రభుత్వం నుండి సహకారం, గుర్తింపు కావాలన్నారు. గతంలో ప్రేమంటే మాదే రా చిత్రంలో హీరోగా పరిచయమై సమ్మక సారలమ్మ మహాత్యంలో విలన్ గా ఎంట్రీ ఇచ్చిన వినయ్‌బాబు, అనంతరం డైరెక్టర్ గా బాధ్యతలు వహిస్తున్నారు.



## తిరుమల శ్రీవారి సేవకు తరలిన భక్తబృందం



వీణవంక-సెప్టెంబర్22 (మనం న్యూస్): మండలంలోని బొంతుపల్లి గ్రామానికి చెందిన 37 మంది మహిళలు,ఇతర గ్రామాల నుండి పలువురు తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో భక్తులకు సేవలందించడానికి మూడు బృందాలుగా ఏర్పడి తరలివెళ్లారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ ఉపసర్పంచ్ చదువు జితేందర్‌రెడ్డి మాట్లాడు తూ తమ గ్రామం నుండి శ్రీవారి సేవకై 37మంది భక్తులకు అవకాశం రావడం తమ గ్రామ అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. శ్రీవారి సేవకు తరలివెళ్లిన వారిలో గ్రామ ఉపసర్పంచ్ బావు సంపత్, రత్నాకర్‌రెడ్డి, వీరగోని శ్రీనివాస్,కోమల్‌రెడ్డి,కర్ర నర్సింహారెడ్డి, నరహరి కొండాల్‌రెడ్డి, నల్లగోని తిరుపతి, ముష్క సదయ్య, జంగ కౌసల్య, సింగారపు సరిత తదితరులు ఉన్నారు.

## ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతాం

### బొగ్గుగనుల భవిష్యనిధి అధికారి ఫణికుమార్

మంచిర్యాల, సెప్టెంబర్ 22 (మనం న్యూస్): బొగ్గు గనుల భవిష్య నిధికి సంబంధించి విజిలెన్స్‌కు ఫిర్యాదు చేసిన వారి వివరాలను పిఐడిపిఈ చట్టం-2004 ప్రకారం గోప్యంగా ఉంచుతామని గోదావరిఖని బ్రాంచ్ బొగ్గు గనుల భవిష్యనిధి అధికారి ఫణి కుమార్ తెలిపారు. విజిలెన్స్ అవేర్నెస్ వీక్ - 2023 పేరున గోదావరిఖని సిఎంపిఎఫ్ కార్యాలయం ఆధ్వర్యంలో విజిలెన్స్ వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ విజిలెన్స్ వారోత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా సిఎంపిఎఫ్ అధికారి ఫణి కుమార్, ఇతర ఉద్యోగులు ఆర్‌జి -1 సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయంలో జనరల్ మేనేజర్ చింతల సూర్యానారాయణను కలసి భవిష్యనిధి కార్యాలయంలో విజిలెన్స్ వారోత్సవాల గురించి వివరించి ఆయనకు కూడా కరపత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా ఫణికుమార్ మాట్లాడుతూ పిఐడిపిఈ అనేది భారత ప్రభుత్వ తీర్మాణమని, పిర్యాదులు చేసే వారు కార్యదర్శి, కేంద్ర నిఘా విభాగం అని రాసి కవర్ పైన పి.ఐ.డి.పి.ఈ అని కూడా రాయాలని సూచించారు. అలాగే కవరు పై వారి పేరు, చిరునామా



రాయకూడదని లోపల పెట్టె పిర్యాదు కాగితం పై మాత్రమే రాయాలని తెలిపారు. పిర్యాదులను బహిరంగ పద్ధతిలో, పోర్టర్ లో పంపరాదని, నిర్ధారణ లేని తప్పుడు పేర్లతో చేసే పిర్యాదులు స్వీకరించబడవని ఆయన స్పష్టం చేసారు. అలాగే సెక్యూరిటీ విభాగం బస్టాండ్ ,ఏరియా ఆసుపత్రి, కార్మిక యూనియన్ కార్యాలయాల్లోను, తదితర ప్రాంతాల్లో కరపత్రాలను పంపిణీ చేశారు.

## జిల్లా కేంద్రంలో వాడవాడల కొలువైన గణనాథులు

### గణేష్ మండపాల వద్ద అన్నదానాలు

### కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు

పెద్దపల్లి, సెప్టెంబర్ 22 (మనం ప్రతినిధి): జిల్లా కేంద్రంలో వాడ వాడలో గణనాథులు ప్రత్యేక పూజలు అందుకున్నారు. గణేష్ మండపాల వద్ద అన్న





దానాలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం కమ్మరి వాడలోని గణేష్ మండపం



వద్ద డా.నీలయ్య, అమరేందర్, డా.మధు, తిరుపతి, సతీష్‌లు అన్నదానం నిర్వహించారు. గణేష్ మండపానికి గొట్టిముక్కుల సురేష్‌రెడ్డి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖసంతోషాల తో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. గణేష్ మండలపాల వద్ద కుంకుమ పూజ నిర్వహించారు. మహిళలు భక్తి శ్రద్దలతో పూజలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో భక్తులతో పాటు మండప నిర్వహకులు పాల్గొన్నారు.

# జమ్మికుంట పల్లె దవాఖానకు ఎన్‌క్వాస్ అవార్డు



జమ్మికుంట, సెప్టెంబర్ 22 (మనం న్యూస్): ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తోన్న జమ్మికుంట పట్టణంలోని పల్లె దవాఖాన-2 కు నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ అవార్డు లభించింది. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారిణి లలితాదేవి మాట్లాడుతూ జమ్మికుంట పల్లె దవాఖాన-2 అవార్డు రావడం అభినందనీయమన్నారు. గత నెలలో కరీంనగర్ జిల్లాలో జాతీయ వైద్య బృంద సభ్యులు మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జమ్మికుంట ఆరోగ్య సంరక్షణ కేంద్రం-2 లో (పల్లె దవాఖాన) ప్రజలకు అందిస్తున్న ఉత్తమ సేవలు, వసతులు, జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమాల (మలేరియా, టిబి, లెప్రసి, ఎన్ సి డి) అమలు తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. వారి పరిశీలనలో జమ్మికుంట ఆరోగ్య సంరక్షణ కేంద్రం-2 పల్లె దవాఖాన అన్ని ప్రమాణాలను పాటించడంతో జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. ఇందులో ముఖ్య భూమిక పోషించిన స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ పొనగంటి శ్రీలత, డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ చందు, వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సన జవేరియా, జమ్మికుంట ఆరోగ్య సంరక్షణ కేంద్రం- 2(పల్లె దవాఖాన ) డాక్టర్ మహోన్నత పటేల్, డిపిఓ తులసి రవీందర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శంకర్ రెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్ రామనాథం క్వాలిటీ మేనేజర్ సాగర్, సూపర్వైజర్స్ రత్నకుమారి, అరుణ, స్వరూప, సదానందం, అనిల్ కుమార్, టిబి సూపర్వైజర్ దేవేందర్ రెడ్డి, ఎన్ సి డి స్టాఫ్ నర్స్ స్వప్న, ఆరోగ్య శాఖ సిబ్బంది మంజుల, రజిత, నరేందర్ ఆశా కార్యకర్తలను డిఎంహెచ్‌వో అభినందించారు. జాతీయ వైద్య బృందం గత నెల ఆగస్టు 18వ తేదీన పర్యటించారు. ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలు, పాటి స్తున్న నాణ్యత ప్రమాణాలు, మందులనిల్వ, రికార్డుల నిర్వహణ, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల (మలేరియా టిబి లెప్రసి ఎన్ సి డి) అమలు తీరును, గర్భిణుల నమోదు, వారికి అందిస్తున్న చికిత్స, ఓపీ సేవలు, ఐసీడీఎస్, గ్రామ పంచాయతీ సిబ్బంది సహకారంతో గ్రామంలో అవగాహన కార్య క్రమాల నిర్వహణ, అత్యవసర సేవలు వంటి అంశాలను పరిశీలించారు. రోగులతో కూడా స్వయంగా మాట్లాడి సిబ్బంది అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. వారి అధ్యయనంలో జమ్మికుంట ఆరోగ్య సంరక్షణ-2 (పల్లె దవాఖాన )కేంద్రానికి 100 మార్కులకు గాను 90 మార్కులు రావడంతో గుర్తింపు అందించారు.

## హిందూపూర్ వినాయకునికి ఏసిపి నరేందర్ ప్రత్యేక పూజలు



కరీంనగర్, సెప్టెంబర్ 22 (మనం న్యూస్)ః వినాయక చవితి నవరాత్రులను పురస్కరించుకుని 39వ డివిజన్ హిందూపూర్ కాలనీలో ప్రతిష్ఠించిన విఘ్నేశ్వరునికి పట్టణ ఎసిపి నరేందర్ శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఊట్కూరి మంజుల భార్గవి రాధాకృష్ణారెడ్డి ప్రత్యేక ఆహ్వానం మేరకు హాజరైన ఆయనకు పూజారి రామకృష్ణశర్మ స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందించి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గణేష్ మండపం వద్ద నిర్వహించిన కుంకుమ పూజలో భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హిందూపురి కాలనీ అధ్యక్షులు బండి దామోదర్ రెడ్డి , కార్యదర్శి మద్దుల గోపాల్ రెడ్డి , కాలనీవాసులు ఉట్కూరి రాధాకృష్ణ రెడ్డి మంజుల భార్గవి , గణేష్ ఉత్సవ కమిటీ గంప సత్యనారాయణ ,బొబ్బల సుదర్శన్ రెడ్డి ,కర్ర ముకుంద రెడ్డి , రంగు మహేందర్ , అబిడి శ్రీనివాస్ రెడ్డి , ఆకుతోట మహేందర్ , కార్యకర్తలు పాల్గొన్నారు.



## మోడీ చిత్ర పటానికి సింగరేణి మహిళా ఉద్యోగుల పాలాభిషేకం

మంచిర్యాల, సెప్టెంబర్ 22 (మనం న్యూస్): ప్రధాని మోడీ ఆధ్వర్యంలో మహిళా బిల్లు సాధించినందుకు హర్షిస్తూ శుక్రవారం శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ కార్యాలయ సింగరేణి మహిళా ఉద్యోగులు ప్రధాని మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రధాని కృషి ఫలితంగా పదుల సంవత్సరాలుగా నలుగుతున్న ఈ మహిళా బిల్లుకు మోక్షం కలగడం ఆనందంగా ఉందన్నారు. అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలకు చట్ట సభల్లో ప్రాతినిధ్యం వహించేందుకు మాత్రం ఎన్నికల సందర్భంగా టికెట్లు ఇవ్వకుండా అన్ని రాజకీయ పార్టీలు చిన్న చూపు వ్యవహారానికి దీంతో ఫుల్ స్టాఫ్ పడిందన్నారు. చట్ట సభల్లో మహిళా ప్రాతినిధ్యం పెరిగి చట్టాలు చేసే పాత్ర ప్రముఖంగా ఉండి అటు దేశానికి, ఇటు ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కల్పించిన ప్రధాని మోదీకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో భారతీయ జనతా పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి, బిఎంఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం రమేష్, శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ కార్యాలయ సింగరేణి మహిళా ఉద్యోగులు కళ్యాణి, అరుంధతి, నాగలక్ష్మి, అఖిల, వాసవి, రజిత, లక్ష్మి, దివ్యా, నిర్మల దేవి,సంధ్యా,భారతి, సాంబయ్య, కోతి శ్రీధర్, మాసాడి శ్రీనివాస్, ఉప్పు ప్రసాద్, రాఘవెంద్ర, ఎల్.శ్రీధర్, తోట శ్రీనివాస్, టి.నరేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నవరాత్రి ఉత్సవాలు



లక్షెట్టిపేట్, సెప్టెంబర్ 22 (మనం న్యూస్): వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా పట్టణంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద శుక్రవారం ప్రత్యేక పూజలు, వివిధ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 14 వ వార్డుతో పాటు నోములవాడ మండపాల వద్ద అన్నదానం నిర్వహించారు. మహిళలు భక్తి శ్రద్ధలతో సామూహిక కుంకుమ పూజ చేశారు. నోముల వాడలో 56 ప్రసాదాలతో గణేశునికి మహా నైవేద్యాం సమర్పించారు. 14 వ వార్డ్ లోని గణేష్ మండపం వద్ద మాటేటి చంద్రయ్య రాజమణి దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ చింత సువర్ణ అశోక్ కుమార్, తోట సత్తయ్య, నరేందుల రమేష్, కల్వల సుదర్శన్, అక్కల శ్రీధర్, డ్రైవర్ సత్తన్న, వేల్పుల తిరుమలేష్, లెక్కల ప్రదీప్, కన్నివడి స్వామి, కట్టెల రాము, భక్తులు పాల్గొన్నారు.

## బొగ్గు విశ్రాంత కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**జాతీయ సంఘాలకు సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ విజ్ఞప్తి**



మంచిర్యాల, సెప్టెంబర్ 22 (మనం న్యూస్): బొగ్గు విశ్రాంత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులుజాతీయ సంఘాల నాయకులకు విజ్ఞప్తి చేసారు. తమ సమస్యలపై ఏర్పాటు చేసుకున్న సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు దండంరాజ్ రాంచందర్ రావ్, ఉపాధ్యక్షులు ఆళవందార్ వేణు మాధవ్, ప్రధాన కార్యదర్శి బుపెల్లి బానయ్యలు మాట్లాడుతూ 11వ బొగ్గు వేతన ఒప్పందంపై బొగ్గు అధికారులకు, కార్మికుల మధ్యన వివాదంపై జబల్ పూర్ కోర్టు నిర్ణయం విషయాన్ని అలాగే జాతీయ కార్మిక సంఘాలు అక్టోబర్ 5,6,7 తేదీల్లో ఇచ్చిన దేశ వ్యాప్త బొగ్గు సమ్మె నోటీసు పై ఈ నెల 27 న న్యూ ఢిల్లీ లో జరిగే సమావేశం, బొగ్గు విశ్రాంత కార్మికులకు 20 లక్షల రూపాయల గ్రాట్యుటీ సీలింగ్ అధికారులకు చెల్లించిన తేదీ 1-1-2017నుంచి కార్మికులకు కూడా అమలు పరచాలన్న విషయం, విశ్రాంత కార్మికులకు పెన్షన్ పెంచే అంశాలను ఎజండా లో చేర్చాలని వేజ్ బోర్డ్ సభ్యుడు హెచ్ఎంఎస్ నాయకుడు నాథులాల్ పాండే ప్రతిపాదన సమజసమన్నారు. వారి నిర్ణయాన్ని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ స్వాగతిస్తుందన్నారు. కావున జాతీయ సంఘాలన్ని బొగ్గు విశ్రాంత కార్మికుల సమస్యలపై దృష్టి సారించాలని, సమస్యలు సత్వరమే పరిస్కారం అయ్యేలా చూడాలని కోరారు. ఈ సమావేశంలో అసోసియేషన్ కోశాధికారి ఎం.విజయ బాబు, సలహాదారుడు టి.ఉమాకర్, కార్యవర్గ సభ్యుడు ఎస్.నర్సింగ్ రావ్, సంపత్ కుమారాచారిలు పాల్గొన్నారు.

## డిగ్రీ విద్యార్థులకు ఇంగ్లీష్ నోట్స్ ఆవిష్కరణ, ఉచితంగా పంపిణీ



కరీంనగర్, సెప్టెంబర్ 22 (మనం న్యూస్)ః జిల్లా కేంద్రంలోని వివేకానంద డిగ్రీ, పిజి కళాశాలలో శాతవాహన యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ ఐదవ సెమిస్టర్ విద్యార్థులకు ఇంగ్లీష్ సబ్జెక్టుకు సంబంధించి కళాశాల ఆంగ్ల ఉపన్యాసకుడు ధనపురి సాగర్ తయారుచేసిన నోట్స్‌ను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్.శ్రీనివాస్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు ఈ నోట్స్ సులభంగా అర్థం చేసుకొని పరీక్షల్లో ఉత్తమ మార్కులు పొందుటకు ఉపయోగపడుతుందని సూచించారు. ఆంగ్ల అధ్యాపకుడు సాగర్ మాట్లాడుతూ శాతవాహన విశ్వ విద్యాలయ పరిధిలోని అన్ని డిగ్రీ కళాశాల విద్యార్థులు 88855 49467 నెంబర్ కు వాట్సాప్ ద్వారా కోరితే వారికి నోట్స్ ను ఉచితంగా పంపించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆంగ్లధ్యాపకుడిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్ శ్రీనివాస్, ఏసిఓ బి.సంపత్ కుమార్, ఏవో బి.శ్రవణ్ కుమార్, రామేశ్వర్ రావు, డాక్టర్ ఎండి.అలీ ఖాన్, డాక్టర్ ఆర్.గోపికృష్ణ, సిహెచ్.మోహన్ ప్రసాద్, సౌజన్య, అధ్యాపక బృందం అభినందించారు.

## న్యాయవాది మృతదేహం లభ్యం



తిమ్మాపూర్, సెప్టెంబర్ 22 (మనం న్యూస్)ః గురువారం కాకతీయ కెనాల్‌లో గల్లంతైన కరీంనగర్ లోని హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన న్యాయవాది ద్యావనపల్లి వేణుగోపాల్ రావు(43) మృతదేహం లభ్యమైంది. శుక్రవారం మనకొండూరు మండలం ముంజంపల్లి శివారులో కెనాల్ మృతదేహం కనిపించింది. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## జనసేన పార్టీ క్రీయశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ



తిమ్మాపూర్, సెప్టెంబర్ 22 (మనం న్యూస్): మండలంలోని పోలంపల్లి గ్రామంలో మానకొండూరు నియోజకవర్గ జనసేన పార్టీ కన్వీనర్ పడాల ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం 166 మందికి పార్టీ క్రీయశీలక సభ్యత్వంతో పాటు ఐదు లక్షల రూపాయల విలువైన ఇన్సూరెన్స్ బాండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పైసా మోజేష్, గడ్డి శ్రీనివాస్, బండపెల్లి మారుతిగౌడ్, సొల్లు రాకేష్, తూముల విష్ణు, కరికే శ్రీనివాస్, కొండికొప్పుల అనిల్, శ్రావణపెల్లి కిరణ్, ముల్కల పవన్, పడాల రమణగౌడ్, పడాల లక్ష్మణ్ గౌడ్, పప్పు వెంకటేష్, తోట రాంబాబు, భూతం కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి ఉద్యోగులను తక్షణమే క్రమబద్ధీకరించాలి

### బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గాజుల మల్లేశం



వెల్గటూర్, సెప్టెంబర్ 22 (మనం న్యూస్): అంగన్వాడి ఉద్యోగులను తక్షణమే క్రమబద్ధీకరించి సమస్యలను పరిష్కరించాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గాజుల మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం ఎండపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరవధిక దీక్ష చేస్తున్న అంగన్వాడి ఉద్యోగులకు బిజెపి పక్షాన సంఘీభావం ప్రకటించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామాలలో క్షేత్రస్థాయిలో పనిచేస్తూ శిశువుల సంరక్షణ తో పాటు పూర్వ ప్రాథమిక విద్య ను అందించడం లో అంగన్వాడీల పాత్ర కీలకమని అన్నారు.ప్రభుత్వం అంగన్వాడి లతో అదనపు విధులు అప్పగించినా అది పూర్తి చేస్తున్నారని, అంగన్వాడి ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో క్షేత్రస్థాయిలో పనిచేసే ఉద్యోగులు అరకొర వేతనం తో పని చేస్తున్నారని, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో కొత్తపేట సర్పంచ్ కొమ్ము రాంబాబు, రావు హనుమంతరావు, న్యాతరి మల్లేశం భూసారపు వెంకటేష్,గోపనవెని గంగాచలం,తిరుమల ప్రమోద్, పొన్నం నరేష్ ,అంగన్వాడి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సు



తిమ్మాపూర్, సెప్టెంబర్ 22 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామంలో శుక్రవారం వ్యవసాయ, ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ ఫామ్ పెంపకం పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యానవన శాఖ అధికారి కె. స్వాతి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రాష్ట్రంలో వ్యవసాయ, ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ సాగుపై ప్రత్యేక దృష్టి సారించి, ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించి, విస్తరించే దిశగా చర్యలు తీసుకుంటు న్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా రైతులకు సబ్సిడీ మీద మొక్కలు అందజేయడంతో పాటు 90 శాతం సబ్సిడీతో డ్రిప్ పరికరాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మొక్కలు నాటినప్పటి నుండి నాలుగు సంవత్సరాల వరకు ప్రతి సంవత్సరం ఎకరాకు 4200 చొప్పున నిర్వహణ ఖర్చులు చెల్లించడంతో పాటు ఆయిల్ ఫామ్ తోటలో అంతర్ పంటలుగా పలు రకాల పంటలు వేసుకోవచ్చన్నారు. దీంతో రైతులు అదనపు ఆదాయం పొందడంతో పాటు నాటిన 4సంవత్సరాల నుండి 30 సంవ త్సరాల వరకు నికర ఆదాయం లభిస్తుందని వివరించారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ రెడ్డి త్రివేణి తిరుపతిరెడ్డి, ఏఈఓ భావన, ఫీల్డ్ ఆఫీసర్ రాజ్ కుమార్, టెక్నికల్ సిబ్బందితో పాటు రైతులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న కరెన్సీ గణపతి

మంచిర్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 22 (మనం న్యూస్): మంచిర్యాల పట్టణంలోని విశ్వనాథ ఆలయ మండపంలో ఆర్యవైశ్య సంఘం, వాసవి ఆర్యవైశ్య యువజన సంఘం, మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేశ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం ప్రత్యేకంగా అలకరించిన లక్ష్మి (కరెన్సీ) గణపతి విశేషంగా ఆకట్టుకుంది. వినాయక చవితి మొదలుకుని నవరాత్రుల పాటు వైశ్య సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మహల్లో పాటు మహాగణపతిని వివిధ రకాలుగా అలంకరించడం ఆనవాయితిగా వస్తుంది. ఇందులో భాగంగా గురువారం వివిధ రకాల పూలతో పుష్పగణపతిగా భక్తులు దర్శనం ఇవ్వగా శుక్రవారం రోజున ఒక్క రూపాయి మొదలుకొని ఐదు వందల రూపాయల నోట్లతో వివిధ రకాలుగా గణపతి మండపంను చూడముచ్చటగా దాదాపు 15 లక్షల రూపాయలతో అలంకరించారు. దీంతో మంచిర్యాలతో పాటు చుట్టు పక్కల నుండి పెద్ద ఎత్తున భక్తులు లక్ష్మి గణపతిని దర్శించుకునేందుకు విచ్చేశారు. దీంతో వైశ్యసంఘం, యువజనసంఘం కార్యకర్తలు పెద్ద ఎత్తున భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అన్ని రకాల ఏర్పాటు చేసి భక్తులకు కరెన్సీ గణపతి దర్శనంకు ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఉదయం లక్ష్మి గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి పెద్ద ఎత్తున మహిళామణులు కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే సాయంత్రం గణేష్ మహల్లో సామూహికంగా సంకటనాశన గణేష్ స్తోత్రం పారాయణం చేపట్టారు. ఈ కార్యక్రమాలలో వైశ్య సంఘాల చైర్మన్ ముక్త శ్రీనివాస్, పట్టణ వైశ్య సంఘం అధ్యక్షుడు కొత్త రాజేశం, కార్యదర్శి గంప చంద్రశేఖర్, కోశాధికారి కొత్త జయప్రకాష్, యువజన సంఘం అధ్యక్షుడు అక్కెనపెల్లి రవీందర్, కార్యదర్శి కొలిపాక విఘ్నేష్, కోశాధికారి మోటూరి సంపత్, మహిళా విభాగం అధ్యక్షురాలు నాగిశెట్టి జ్యోతి, కార్యదర్శి అల్లెంకి శివాణితో పాటు వైశ్య సంఘాల నాయకులు చిలువేరు వైకుంఠం, చిలువేరు శ్రీనివాస్, కటుకం హరీష్ ముస్త్యాల శ్రీనివాస్, తోట ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ లక్ష్మి కుంకుమ పూజలో పాల్గొన్న మహిళ భక్తులు

రామగిరి,సెప్టెంబర్ 22 మనం న్యూస్ : జోన్-1 వినాయక మండపంలో శ్రీ లక్ష్మి కుంకుమ పూజ,అన్నదాన కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు,ఈ కార్యక్రమంలో తన్నీరు ప్రదీప్, కొప్పుల రమేష్, పోరండ్ల శ్రీకాంత్ ,బుద్దే ఉదయ్, తాండ్ర ప్రశాంత్, కొత్తకొండ క్రాంతి, మెడగోని వెంకటేష్, అంకథి సంతు, మల్లికార్జున్, సద్దాం, తిరుపతి, కొలిపాక ఆంజనేయులు,జెంగిలి ప్రవీణ్, బండారి శ్రీను,కుమ్మరికుంట సందీప్,ఎల్పుల పవన్,మడ్డి హేమంత్, బోనాల వినయ్,అస్లం కుందరపు సంతోష్‌రెడ్డి, రమేష్ ,రాళ్ళబండి రవీందర్,శివ,తోట శ్రీకాంత్, పాల్గొన్నారు.

## వినాయక చవితి ఉత్సవాలలో డీజేలను వాడినట్లైతే కఠిన చర్యలు



సుల్తానాబాద్,సెప్టెంబర్ 22 మనం న్యూస్ : వినాయక చవితి ఉత్సవాల్లో డీజేలను వాడినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సుల్తానాబాద్ సీఐ జగదీశ్ డీజే నిర్వాహకులకు హెచ్చరించారు. శుక్రవారం సుల్తానాబాద్ సర్కిల్‌లో నాలుగు పోలీస్ స్టేషన్ డీజే నిర్వాహకులను పోలీస్ స్టేషన్ సర్కిల్ ఆఫీస్‌కు పిలిపించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. పోలీస్ శాఖ నిబంధనల మేరకు వినాయక చవితి ఉత్సవాలలో డీజేలను నిషేధించడం జరిగిందని నిర్వాహకులకు సీఐ వివరించారు. ఎక్కడైనా డీజేలు నిర్వహించినట్లు కనిపించినట్లయితే కఠిన చర్యలతో పాటు డీజేలను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ముందస్తు చర్యలలో భాగంగా డీజే నిర్వాహకులను తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ ఎస్ఐ,పోత్కపల్లి ఎస్ఐ, జూలపల్లి ఎస్ఐ,కాల్వశ్రీరాంపూర్ ఎస్ఐలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లు తక్షణమే నెరవేర్చాలి

### తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల జిల్లా అధ్యక్షులు దాసం కిషన్



మెట్ పల్లి, సెప్టెంబర్ 22 (మనం న్యూస్): అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల జిల్లా అధ్యక్షులు దాసం కిషన్ డిమాండ్ చేశారు. పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట అంగన్వాడీ కార్యకర్తలు 12వ రోజు నిరవధిక సమ్మెను శుకవారం కొనసాగించారు. ఈ సందర్భంగా దాసం కిషన్‌తో పాటు సంఘ గౌరవ అధ్యక్షుడు బూరం సంజీవ్, నాయకులు తరి రాజశేఖర్, జంగం విజయ్‌లు సమ్మె శిబిరాన్ని సందర్శించి, వారికి మద్దతు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ అంగన్వాడీలను సెంటర్లు నడిపించడానికి కాకుండా ప్రభుత్వం పల్స్ పోలియో కార్యక్రమం తలపెట్టినప్పుడు, ఓటర్ నమోదు కార్యక్రమం పెట్టినప్పుడు, జనన మరణ సర్వేలు నిర్వహించేటప్పుడు అంగన్‌వాడీలను అదనంగా ఉపయోగించుకుం టుందన్నారు. ప్రభుత్వ పనుల్లో కీలకంగా వ్యవహరిస్తోన్న అంగన్‌వాడీలు గత 12 రోజులుగా వారి సమస్యలను పరిష్కరించాలని సమ్మె నిర్వహిస్తోన్నప్పటికీ పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, 26 వేల రూపాయలు వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించి రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు 10 లక్షలు, ఆయాలకు 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం అంగన్వాడీలు మాట్లాడుతూ మేము చేసిన పనికి జీవన భృతి కోరుకుంటే, సెంటర్లను మహిళా సంఘాలకు చెందిన ఆర్పి లకు అప్పజెప్పి అధికారులు తమకు అన్యాయం చేస్తున్నారన్నారు. ఈ పరిస్థితుల్లో పోరాటం తప్ప మరో మార్గం లేదని సిఐటియు ఎఐటియుసి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పడి నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో సుమారు 70 వేల మంది అంగన్వాడీ ఉద్యోగులు పనిచేస్తున్నారని, వీరంతా మహిళలు బడుగు బలహీన వర్గాలకు చెందిన వారే ఎక్కువమంది ఉన్నారన్నారు. గత 48 సంవత్సరాలుగా ఐసిడిఎస్ లో పనిచేస్తూ పేద ప్రజలకు సేవలు అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి అంగన్వాడిల రాష్ట్ర కార్యదర్శి భాగ్యలక్ష్మి, మెట్ పల్లి అర్బన్ నాయకులు మాధస్తు లక్ష్మి, మాదాస్తు పద్మ, నజీమా, తిరుక్కో వేల శ్రీదేవి, విజయలక్ష్మి, సుమలత, మెట్ పల్లి రూరల్ కోలు సుమలత,దీప, మల్లాపూర్ మండల్ సంధ్యారాణి, రజిత, ఇబ్రహీంపట్నం మండల్ సమీం సుల్తానా, జి లక్ష్మి నర్సు , బోడ ప్రమీల అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో మున్సిపల్ కార్మికుల నిరసన




జమ్మికుంట, సెప్టెంబర్ 22 (మనం న్యూస్): తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు శుక్రవారం నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు దొడ్డ రాజేందర్ ,దూడపాక స్వామి, కామెడీ సదాశివరెడ్డి, వడ్లూరి సరోజన, గుల్లి సరోజన ,దొడ్డ రత్నాకర్, జక్కే కరుణాకర్, తోడి ప్రవీణ్ రెడ్డి తో పాటు కార్మికులు పాల్గొన్నారు.

# సింగరేణి గుర్తింపు సంఘ ఎన్నికలపై నీలి నీడలు

మంచిర్యాల, సెప్టెంబర్ 22 ( మనం న్యూస్): సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు రోజుకో మలుపు తిరుగుతున్నాయి. అసలు జరుగుతాయా లేదా అనే విషయం ఎవరికీ అర్థం కావడం లేదు. శుక్రవారం ఖచ్చితంగా ఎన్నికల తేదీలు ఖరారవుతాయని అందరు భావించారు. కానీ ఊహించని రీతిలో వాయిదా పడ్డాయి. ఎస్సిసిసిఎల్, మేనేజ్మెంట్లో పనిచేస్తున్న 14 రిజిస్టర్డ్ ట్రేడ్ యూనియన్ల ప్రతినిధులతో డిప్యూటీ సిఎల్ సి(సి), హైదరాబాద్లో జూన్ 13న నిర్వహించిన సమావేశంలో అన్ని రిజిస్టర్డ్ ట్రేడ్ యూనియన్లను సమానంగా చూడాలని నిర్ణయిస్తూ, అంగీకరించారని యాజమాన్యం తెలిపింది. గుర్తింపు సంఘం ఎన్నికలు పూర్తయ్యే వరకు కార్మికులకు సంబంధించిన సమస్యలకు అనుగుణంగా ఫీల్డ్ ఆఫీసర్లకు అవసరమైన సూచనలను జారీ చేయడానికి అంగీకరించినట్లు యాజమాన్యం పేర్కొంది. వాటికి అనుగుణంగా 14 రిజిస్టర్డ్ ట్రేడ్ యూనియన్లను సమానంగా చూసేందుకు, యాజమాన్యం నిర్వహించే అన్ని అధికారిక కార్యక్రమాలకు ఆహ్వానించడానికి, గనులు,విభాగాలలోని కార్మికులకు సంబంధించిన సమస్యలకు ప్రాతినిధ్యం వహించడానికి సింగరేణి కాంపిటెంట్ అథారిటీ ఆమోదించినట్లు వివరించింది. ఏరియా స్థాయిలో ట్రేడ్ యూనియన్ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు విధానపరమైన విషయాలకు సంబంధించిన ఉద్యోగుల ఫిర్యాదుల సందర్భాలలో, అదే ప్రాంతాల నుండి కార్పొరేట్ కార్యాలయానికి ఫార్వర్డ్ చేయబడుతుందని, గనులు, డిపార్ట్మెంట్లలో అనుకూలమైన పని వాతావరణాన్ని కొనసాగించేందుకు సహకారాన్ని అందిస్తామని యూనియన్లు హామీ ఇచ్చాయని సింగరేణి యాజమాన్యం స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా పరిశీలకుల విశ్లేషణ ప్రకారం జరుగుతున్న పరిస్తితులను బేరీజు వేస్తే సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు ఆలస్యం అవుతాయనే అంచనాకు రావలసి వస్తోంది. డిప్యూటీ సి ఎల్ సి (సి ) వద్ద శుక్రవారం జరిగిన చర్చలు కేవలం వాయిదాకే పరిమితం కాగా, ఈ నెల 27 వ తేదీన అయిన కొలిక్కి వస్తాయన్న పరిస్థితులున్నప్పటికీ ఆరోజు కూడా అనుమానమే అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## 27న సమావేశంలో తేలుతుంది

: పేరం రమేష్, సింగరేణి కోల్ మైన్స్ కార్మిక్ సంఘ్ వర్కింగ్ ప్రెసిడెంట్, డిప్యూటీ సి ఎల్ సి దగ్గర జరుగుతున్న చర్చల్లో భాగంగా చర్చలు ఈనెల 27 వరకు వాయిదా పడడం జరిగింది. కోర్టు తీర్పు పెండింగులో ఉన్నందున చర్చలు వాయిదా వేయడం జరిగింది .ఈ సందర్భంగా సింగరేణి కోల్మెన్స్ కార్మిక సంఘం బిఎంఎస్ యూనియన్, ఏఐటియుసి యూనియన్



యధావిధిగా ఎన్నికలు జరగాలని షెడ్యూల్ ఈరోజే విడుదల చేయాలని పట్టుపట్టాయి. అయితే మిగతా సంఘాలు, సింగరేణి యాజమాన్యం కోరిన విధంగా 27వ తారీకు చర్చలకు ఒప్పుకోవడంతో అన్ని మెజార్టీ సంఘాలు 27 కు అంగీకరించినట్లు , డిప్యూటీ సి ఎల్ సి జరిగిన చర్చల్ని వాయిదా వేస్తూ 27వ తేదీకి వాయిదా వేసారు.

## 27న షెడ్యూల్ విడుదలవుతుందని భావిస్తున్నాం..

: మందా నరసింహారావు, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈనెల 27వన మరొకసారి డిప్యూటీ సిఎల్సి దగ్గర హైదరాబాదులో సింగరేణి యాజమాన్యం ,అన్ని సంఘాలు మీటింగ్ నిర్వహించుకుని ఆ రోజున ఎన్నికల షెడ్యూలు విడుదల చేయాలని నిర్ణయించారు. అలాగే అన్ని సంఘాలను సమానంగా చూడాలనే సర్క్యులర్ ను కూడా విడుదల చేశారు.

# గృహలక్ష్మి పథకం గులాబీలకేనా

## లబ్దిదారుల ఎంపికపై అధికారులకు సంబంధం లేదా

ముత్తారం,సెప్టెంబర్ 22 మనం న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం కేవలం గులాబీల కేనా గృహలక్ష్మి పథకం ఎంపికల్లో అధికారుల పాత్ర శూన్యమేన అని మండలంలోని పేద మహిళలు అధికారుల ప్రజాప్రతినిధుల తీరుపై ఆగ్రహ వ్యక్తం చేస్తున్నారు. లబ్ధిదారుల ఎంపికలు నిజమైన వారిని గుర్తించకుండా ఇండ్లు ఉన్నవాళ్లకు వ్యవసాయ భూములు ఉన్న భూస్వాములకు గృహలక్ష్మి పథకం వర్తింపజేసి వారి పేర్లు ప్రకటించి వారికి మంజూరు పత్రాలు ఇవ్వడంపై మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోని కుమ్మరి పల్లెలో గృహలక్ష్మి పథకం లో అవకతవకలు జరిగాయని శుక్రవారం మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల సంభందం లేకుండ ప్రజా ప్రతినిధుల వాటాదనంతోనే ముత్తారం గ్రామంలో సొంత బిల్డింగులు ఉండి.పది ఎకరాల భూమి ఉన్న వాళ్లకే గృహలక్ష్మి పథకం వర్తింప చేయటంలో అధికారుల వాటా ఎంత ప్రజాప్రతినిధుల వాటా ఎంత అని ముత్తారం,ఓడేడు తదితర గ్రామ పంచాయతీలలో చర్చ జరుగుతోంది. ముత్తారం గ్రామపంచాయతీ పరిధిలో 12 వార్డులు ఉండగా ముత్తారంలో మూడు వార్డులు కాసర్ల గడ్డలో 9 వార్డులు ఉండగా మూడు వార్డులు ఉన్న ముత్తారంలో 30 ఇండ్లు 9 వార్డులు ఉన్న కాసర్ల గడ్డకు 8 ఇండ్లు రావడంలో అంతర్యం ఏమిటాని పేద మహిళలు,ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రాబోయే ఎన్నికలల్లో ఓట్ల కోసం ఎలా వస్తారో ప్రజలు చూస్తారన్నారు. ఏకపక్షంగా వ్యవహరిస్తున్న మండల కేంద్రంలోని ప్రజాప్రతినిధికి



వాటా ముడుతుందన్న గుసగుసలు కూడా వినిపిస్తున్నాయి. పార్టీ కోసం పనిచేసిన పేద ప్రజలను విస్మరిస్తూ ఉన్నత స్థాయి కుటుంబాలకు ఇండ్లు కానీ దళితబంద్ బీసీ బంధులు గాని కమిషన్ల తీసుకొని గృహలక్ష్మి ప్రొస్టింగులు ఇస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడవేన మల్లమ్మ తాడవేన ఒదమ్మ తాడవేనా సారక్క అనుము కనకలక్ష్మి,అనుము రాజమ్మ,అనుము రమ,అనుము అంజలి,చీకటి రాధ,అనవేన రాధక్క,అనవేన రాజేశ్వరి,అనవేణ శంకరి,కుక్కల సరోజన,ఆకుల సమత,బొగ్గుల రాజక్క,తుణుకుల లాలమ్మ, పిట్టల రమేష్,పిట్టల సమ్మక్క,కుక్కల లక్ష్మి,ఆకుల సువర్ణ,రొయ్యల సమ్మక్క, దేవునూర్ కొమురయ్య, బోయిని రాజయ్య, అనవే రాధ,అనవే రాధ,అనవేన స్వప్న,నరెడ్ల షాలక్క,ప్రజాప్రతినిధులు,అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సెంటినరీకాలనీలో షుగర్,బిపి పరీక్షలు



రామగిరి,సెప్టెంబర్ 22 మనం న్యూస్ : సెంటినరీకాలనీ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉదయం 6 గంటలకు ప్రజలకు అందరికీ ఉచిత షుగర్ టెస్టు బీసీ టెస్ట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పిఎస్టి కోఆర్డినేటర్ మొహరం బద్రిష్ ,రీజినల్ చైర్మన్ డాక్టర్ ఓట్ల అశోక్ కుమార్ పాల్గొన్నారు. లైన్స్ క్లబ్ తరపున వచ్చినందుకు లైన్స్ క్లబ్ అధ్యక్షులు మొలుమురి శ్రీనివాస్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.వారు మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవలు చాలా గొప్పవాని వారన్నారు. వారు సెంటినరీ కాలనీ లైన్స్ క్లబ్కు షుగర్ మిషన్,బీపీ మిషన్ ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు ప్రధాన కార్యదర్శి అద్వకేశవరెడ్డి,కోశాధికారి కొంకపోచయ్య, దొడ్ల శ్రీనివాస్,టీవీ సురేష్బాబు,డాక్టర్ శరణ్య అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని టెస్టులు చేయించుకున్నారు.

# సింగరేణి అధికారి కుటుంబానికి అధికారుల సహాయ నిధి నుండి చెక్ అందించిన ఆర్జీ-3 జీఎం



రామగిరి,సెప్టెంబర్ 22 మనం న్యూస్ : ఆర్జీ-3 ఏరియా ఓసిపి-2 గనిలో ఎస్ఈ (ఈ అండ్ ఎం)గా నిధులు నిర్వర్తిస్తూ అనారోగ్య కారణాలతో చనిపోయిన ఎం.వెంకటేశ్వర్లు కుటుంబానికి సింగరేణి అధికారుల సహాయ నిధి నుండి 21 లక్షల రూపాయల చెక్కును ఆర్జీ-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకరరావు కుటుంబసభ్యులకు అందజేశారు. సిఎం ఓఎఐ ఆర్జీ -3 అండ్ ఏపిఏ ఏరియా ప్రతినిధులు ఆధ్వర్యంలో సింగరేణి అధికారుల వద్ద నుండి జమచేసిన 21 లక్షల రూపాయలను వారి కుటుంబానికి అందజేయడం జరిగిందన్నారు. ఎం వెంకటేశ్వర్లు కుటుంబానికి సింగరేణి అధికారులు,సిఎం ఓఎఐ వారు ఎల్లవేళలా సహాయంగా ఉంటారని జీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో లో సిఎంఓ ఎఐ ఆర్జీ-3 అండ్ ఎపిఏ అధ్యక్షులు ఎన్.రాధాకృష్ణ,ఏఎస్ఓ వెంకటరమణ,పిఎం రవీందర్రెడ్డి,ఉపాధ్యక్షులు టి.నాగేశ్వర్రావు, కోశాధికారి శ్రవణ్కుమార్,సునీల్ ప్రసాద్,క మలాకర్ తదితరులు పాల్గొన్నారు.



# సామూహిక కుంకుమార్చనలు నిర్వహించిన మహిళలు

సుల్తానాబాద్,సెప్టెంబర్ 22 మనం న్యూస్ : గణనాథుడి కృప కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలన్నారు. సుల్తానాబాద్ పట్టన గాంధీనగర్ ప్రజలు గత 45 సంవత్సరాలుగా ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోగల గాంధీనగర్లో ఘనంగా నిర్వహిస్తున్నారు నిర్వాహకులు.శుక్రవారం 5 వ రోజు గణపతి మండపం వద్ద మహిళలచే సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. పురోహితలు శంకరశర్మ ఆధ్వర్యంలో సహస్ర కుంకుమార్చనలు చేసారు. మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో అమ్మవారిని పూజించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అనుమల అరుణ బాపురావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ యూత్ సభ్యులు,మహిళలు గాంధీనగర్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గృహలక్ష్మి పథకంలో అనర్హులని గుర్తించి అర్హులకి న్యాయం చేయండి

## రామగిరి మండల ఎంపీడీవో కి గ్రంథాలయ డైరెక్టర్ ఇజ్జగిరి రాజు విజ్ఞప్తి



రామగిరి,సెప్టెంబర్ 22 మనం న్యూస్ : ముఖ్యమంత్రి పేదప్రజలు,ఇల్లు లేని వారి కోసం గృహలక్ష్మి పథకం తీసుకువస్తే కొంతమంది ప్రజాప్రతినిధులు బిల్డింగ్లు ,ఇల్లులు ఉన్నవారికి, అనర్హులకు ప్రొసీడింగ్ ఆర్డర్ వచ్చేలా చేసారు. ముఖ్యమంత్రి ప్రజలందరి కోసం ప్రథకాలు తీసుకువస్తుంటే కొంతమంది నాయకుల చేతి వాటం వల్ల పథకాలు పక్కదారి పడుతున్నాయని ప్రజలు ప్రభుత్వాన్ని తప్పుగా అనుకంటు న్నారని జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ రామగిరి మండల ఎంపిడివో కి ఫిర్యాదు చేసారు. దీనిపై ఎంపీడీవో మరో సారి సర్వే చేయించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని,భూమి ఉండి ఇంకా ఇల్లు నిర్మించని వారిని అర్హులుగా గుర్తిస్తామని తెలిపారు.

మనం
నిజామాబాద్
కామారెడ్డి

# అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి వేముల



బాల్కొండ, సెప్టెంబర్ 22 (మనం న్యూస్): బాల్కొండ నియోజకవర్గంలోని కమ్మర్‌పల్లి మండలంలో రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి శుక్రవారం పర్యటించి, సుమారు 10 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రికి ఆయా గ్రామాల ప్రజలు చిన్నా,పెద్దా తేడా లేకుండా పెద్ద ఎత్తున తరలివచ్చి డప్పు చప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. మహిళలు బోనాలతో,మంగళ హారతులతో స్వాగతం పలికి, తిలకం దిద్ది శుభాశీస్సులు అందించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి పెద్ద దిక్కు కేసిఆర్ అని పేర్కొన్నారు. కేసిఆర్ సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటా సంబురం నెలకొందని, 60 ఏళ్ల గోసను తీర్చి, తెలంగాణ మొఖం తెరువు చేసింది కేసిఆర్ మాత్రమేనని స్పష్టం చేశారు. రైతు బంధు, రైతు భీమా,24 గంటల ఉచిత కరెంట్,కళ్యాణ లక్ష్మి,కేసిఆర్ కిట్,ఆసరా పెన్షన్లు,కుల వృత్తులకు ప్రోత్సాహంతో రైతులు,పేదలు,కుల వృత్తుల మొహాల్లో చిరునవ్వు పూయించిన ఘనత కేసిఆర్‌దేనని కొనియాడారు. కేసిఆర్ కంటే ముందు 10ఏళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఇప్పుడు అమలవుతోన్న సంక్షేమ పథకాలు అప్పుడు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. గ్యారంటీ లేని కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీల పేరిట ప్రజలను మభ్య పెడుతోందని విమర్శించారు. కాంగ్రెస్ ఇప్పుడు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోనే అమలు కానీ హామీలను తెలంగాణలో ఏ విధంగా అమలు చేస్తారని ప్రశాంత్‌రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ పెట్టిన గోసలు..బీజేపీ చేసిన మోసాలు రైతులు ఎన్నటికీ మర్చిపోరన్నారు. కోడి గుడ్డు మీద ఈకలు పీకే కాంగ్రెస్,బీజేపీ నాయకుల మోసపు మాటల పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని ప్రజలను కోరారు. ఓట్లు డబ్బాల పడ్డాక మొహం చాటేసే బీజేపీ,కాంగ్రెస్ లను నమ్మొద్దన్నారు. కేసిఆర్ ఆశీర్వాదంతో బాల్కొండ నియోజకవర్గాన్ని వేల కోట్లతో అభివృద్ధి చేశానని,ప్రతి గ్రామంలో కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేశామని చెప్పారు. 40 ఇండ్లు ఉన్న సోమ రాగిడి తండాకు 1.50 కోట్లతో రోడ్డు, 30 ఇండ్లు ఉక్లానాయక్ తండాకు 1.30 కోట్ల రూపాయలతో బి.టి రోడ్డు వేయడం కేసిఆర్ ప్రభుత్వంతోనే సాధ్యం అయ్యిందని అన్నారు. ప్రతి గ్రామంలో కోటి రూపాయల నిధులకు తగ్గకుండా సి.సి రోడ్లు , డ్రైన్లు నిర్మించామని వెల్లడించారు. కోనసముందర్ గ్రామంలో 69 కోట్లతో,నర్సాపూర్ గ్రామంలో 34 కోట్లతో,ఇనాయత్ నగర్ గ్రామంలో 14 కోట్లతో,అమీర్ నగర్ గ్రామంలో 33 కోట్లతో చేసిన అభివృద్ధి పనులను మంత్రి ప్రజలకు వివరించారు. పలువురు ఇచ్చిన వినతులు పట్ల సానుకూలంగా స్పందించారు. సమస్యలు పరిష్కరిస్తానని,ఆయా గ్రామాల్లో ప్రజలు తన దృష్టికి తెచ్చిన అభివృద్ధి చేసుకోవాల్సిన పనులపై చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు భాస్కర్ యాదవ్, కోటపాటి నర్సింహనాయుడు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులలో సృజనాత్మకత వెలికి తీయడం అభినందనీయం

## జిల్లా ఇంటర్ విద్యాధికారి రఘురాజ్

నిజామాబాద్, సెప్టెంబర్ 22 (మనం న్యూస్): విద్యార్థుల్లో నిబిడీకృతమైన సృజనాత్మకతను వెలికితీయడానికి ఇన్‌స్పైర్ అండ్ ఇగ్‌నైట్ సంస్థ అందిస్తోన్న ప్రోత్సాహం అభినందనీయమని జిల్లా ఇంటర్ విద్యాధికారి రఘురాజ్ అన్నారు. శుక్రవారం నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఇన్‌స్పైర్ అండ్ ఇగ్‌నైట్ సభ్యులు దాసరి రంజిత్ తదితర సభ్యులు పిల్లలలో ధైర్యాన్ని పెంపొందించడంతోపాటు మానసిక బలాన్ని పెంపొందించడం, శ్రద్ధను, నమ్మకాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తు, ప్రోత్సహిస్తున్నారన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న పేద, బడుగు, బలహీన, మైనారిటీ వర్గాల విద్యార్థులలో నిగూఢమైన శక్తిని వెలికి తీయడంలో నూతన ఉత్సాహాన్ని, ప్రేరణ, కలిగించడంలో, విద్యార్థులలో ఉత్తేజాన్ని, ఆనందాన్ని





పెంపొందించడంలో ఎంతో కృషి చేస్తున్నారని వారి కృషి అభనందనీయం అన్నారు. బాలికల కళాశాల ప్రిన్సిపల్ నుసరత్ జహాన్ మాట్లాడుతూ ఇన్‌స్పైర్ అండ్ ఇగ్‌నైట్ సంస్థ చేస్తున్న కృషిని అభినందించారు. బాలికల కళాశాలలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం ఎంతో ఉపయుక్తంగా ఉందన్నారు. ఇన్‌స్పైర్ అండ్ ఇగ్‌నైట్ సభ్యులు దాసరి రంజిత్, అనీష్, సుధాకర్, నరహరిలు మాట్లాడుతూ విద్యార్థినిల్లో సృజనాత్మకత, భావ వ్యక్తీకరణ, నైపుణ్య పెంపుదల, తల్లిదండ్రులు, అధ్యాపకుల పైన గౌరవము, సమాజంలో విలువలు, అవాంఛనీయ సంఘటన లు ఎలా ఎదుర్కోవాలి, సమాజంలో ఎలా జీవించాలి అనే విషయాలపై అవగాహన కల్పించారు . విద్యార్థులలో జ్ఞాపకశక్తిని పెంపొందించుకునే విధంగా వారి యొక్క జీవనశైలిని మార్చుకునేందుకు మంచి భవిష్యత్తును నిర్మించుకునేందుకు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థినిలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రామాలయం గణేషునికి ఎమ్మెల్యే షకీలు విరాళం



బోధన్, సెప్టెంబర్ 22 (మనం న్యూస్): గణేష్ నవరాత్రుల సందర్భం గా శక్కర్ నగర్ శ్రీరామాలయంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరునికి బోధన్ ఎమ్మెల్యే షకీల్ అమెర్ 21వేల రూపాయల విరాళాన్ని అందిం చారు. ఈ మేరకు బిఆర్ఎస్ నాయకులు నగదు మొత్తాన్ని శుక్రవారం ఉత్సవ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెంకటేశ్వరరావు దేశాయ్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రవీందర్ యాదవ్, ఫ్లోర్ లీడర్ బెంజర్ గంగారాం, కౌన్సిలర్ ధూప్ సింగ్, బిఆర్ఎస్ నాయకులు దాస్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మేడపాటి



బోధన్, సెప్టెంబర్ 22 (మనం న్యూస్): బోధన్ మండలంలోని అమ్దాపూర్ గ్రామానికి చెందిన బిజెపి బూత్ సభ్యులు మల్లెపూల సాయి రెండేళ్ల కుమారుడు ఇటీవల మరణించగా, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా సాయి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన ప్రకాష్‌రెడ్డి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు మనోహర్, ప్రధాన కార్యదర్శి వాసు, జిల్లకర్ర ప్రవీణ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోధన్‌లో కొలిక్కిరాని బోగస్ ఓట్ల వ్యవహారం

**- కలెక్టర్ కు మెమోరండం సమర్పించిన కాంగ్రెస్ నాయకులు**



బోధన్, సెప్టెంబర్ 22 (మనం న్యూస్): తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బోధన్ నియోజకవర్గంలో బోగస్ ఓట్ల అంశం హాట్ టాపిక్ మారి రాష్ట్ర వ్యాప్తంగా చర్చకు దారితీసింది. బోధన్ పట్టణంలో మహారాష్ట్రకు చెందిన వ్యక్తుల బోగస్ ఓట్లు నమోదవుతున్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు గతంలోనే గుర్తించి పలు మార్లు డివిజన్ అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళిన విషయంతెలిసిందే. ఈ నేపథ్యంలోనే శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బోధన్ నియోజక వర్గ నాయకులు జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును కలిసి శుక్రవారం మెమొరాండం సమర్పించారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఒక బూత్‌లో ఉన్న ఓటర్లకు సమానంగా ఇప్పుడు కొత్తగా అప్లికేషన్లు వస్తున్నాయని, ఇందులో ఒకే ఫోన్ నెంబర్ పై వందల అప్లికేషన్లు రావడం తాము గుర్తించామన్నారు. ఆ ఫోన్ నెంబర్లు మహారాష్ట్రకు సంబంధించిన వ్యక్తులవన్నారు. విషయ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని వెంటనే కలెక్టర్, సంబంధిత అధికారులు దొంగ ఓట్లను నమోదు చేయాలని చూస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు నివేదించినట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ దొంగ ఓట్ల నమోదుపై విచారించి, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు మానాల మోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ గంగా శంకర్, బోధన్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాగేశ్వరరావు, బోధన్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు పాషా, రెంజల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మొబిన్, నాయక్ తదితరులు పాల్గొన్నారు.